ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 05TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 215 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 05 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 215 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్,నవంబర్ 4( రాష్ట్ర మంత్రి అజారుద్దీన్‌కు ప్రభుత్వం శాఖ కేటాయిం చింది. అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

గత నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణస్వీకారం చేసిన నాలుగు రోజులకు అజారుద్దీన్‌కు శాఖ కేటాయించారు. మొత్తంగా రాష్ట్ర కేబినెట్‌లో మంత్రుల

➢ 2వ పేజిలో..

# జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

- చెల్లిని గెంటేసిన నీచుడు కెటిఆర్
- రహమత్ నగర్ రోడ్‌షోలో సిఎం రేవంత్



హైదరాబాద్,నవంబర్ 4(అక్షరం న్యూస్)

జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీ తో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో భాగంగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి రహమత్ నగర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశిస్తూ ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ఎన్నికలు వచ్చాయి.. మా అభ్యర్థి చనిపోయారు? ఆయన సతీమణికి ఓటేయండి అని అడుగుతున్నారని, పట్నం వచ్చిన పేదలకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి పీజేఆర్ అన్నారు. పీజేఆర్ ఆడబిడ్డల కోసం కృష్ణ జలాలు హైదరాబాద్ తీసుకువచ్చారని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది పీజేఆర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పీజేఆర్ చనిపోతే.. ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా పీజేఆర్ కుటుంబానికి మద్దతు ఇచ్చారని, కానీ కేసీఆర్ మాత్రం.. సెంటిమెంట్ లేదు.. ఏకగ్రీవం ఇచ్చేది లేదని పీజేఆర్ కుటుంబం మీద పోటీకి పెట్టారన్నారు. పీజేఆర్ కుటుంబంనీ కేసీఆర్ తన ఇంటి ముందు మూడు గంటలు కూర్చోపెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా.. సోనియా గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా.. ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు

➢ మిగతా 2వ పేజిలో..



## వ్యవసాయం మనజీవన విధానంలో భాగం

- వ్యవసాయం మనజీవన విధానంలో భాగం
- 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం
- దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది
- 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం
- అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 4(అక్షరం న్యూస్)

దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

➢ మిగతా 2వ పేజిలో..

## జాబ్ క్యాలెండర్ హామీలతో మోసం

- ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు
- నిరుద్యోగులను నిండా ముంచారు
- జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత



ఆదిలాబాద్,నవంబర్ 4 అక్షరం న్యూస్)

జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్,అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదనితెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదిలాబాద్‌లో మంగళవారం జరిగిన జనం బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సెంట్రల్ లైబ్రరీని సందర్శించి నిరుద్యోగులతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు. ఎన్నో వాగ్దానాలు చేసి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు,

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోమారు వర్షం

- అకాల వర్షంతో తడిసిపోయిన పత్తి, వరిధాన్యం
- హైదరాబాద్‌లో పలుచోట్ల కురిసిన వర్షం

హైదరాబాద్/వరంగల్,నవంబర్4అక్షరం న్యూస్)

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో వర్షాలు దంచికొట్టాయి. మంగళవారం ఉదయం నుంచి కుండపోత వానలు కురిశాయి. వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర రహదారులు చెరువులను తలపించాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఎనుమాముల మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏర్పడ్డ 'మొంథా' తుపాను ముంపు నుంచి ఇంకా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలు పూర్తిగా తేరుకోలేదు. మరోసారి వర్షాలు కురవడంతో లోతట్టుప్రాంత ప్రజల్లో ముంపు భయం నెలకొంది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, మేడ్చల్

- మల్కాజిగిరి, యాదాద్రి - భోంగిర్ వంటి పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్, సంబంధిత అధికారులతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్‌లో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. నాళాల భౌతిక స్థితి పరిశీలించి, వరద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాల సూచించారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం



## సిఎం రేవంత్‌తో జర్మన్ కాన్సుల్ బృందం భేటీ

**డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణపై వివరణ**

హైదరాబాద్,నవంబర్ 4ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం భేటీ అయ్యింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ లో తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ని హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి జర్మనీ బృందం వివరించింది. ఈ కేంద్రాన్ని ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందని సిఎం తెలిపారు. హైదరాబాద్ డ్యుయిష్ బోర్స్ కంపెనీ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి

➢ మిగతా 2వ పేజిలో..

## ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం

**జూబ్లీహిల్స్ ప్రచారంలో రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు**



హైదరాబాద్,నవంబర్ 4అక్షరం న్యూస్)

రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. తెలంగాణను దివాళా తీయించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి బతిమిలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకునే లాగా చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 165 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ÷ర్ అయ్యారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. కేసీఆర్ హయాంలో

➢ మిగతా 2వ పేజిలో..

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

- సంస్కరణలపై అధ్యయానికి కమిటీ ఏర్పాటు
- కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు

హైదరాబాద్,నవంబర్ 4 రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్ విధానంలో మార్పులకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో చాలా అవతకవకలతో పాటు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగాయి. కాలేజీల బంద్ కొనసాగి స్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు

➢ మిగతా 2వ పేజిలో..

# వ్యవసాయం మనజీవన విధానంలో భాగం

➢ మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. 2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ధి పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## యధావిధిగా జెఎన్‌టియూ ఫార్మసీ పరీక్షలు

హైదరాబాద్,నవంబర్4 (అక్షరం న్యూస్)

ఫీజు రియింబర్స్‌మెంట్ నిధుల కోసం ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు చేపట్టిన బంద్ నేపథ్యంలో హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్సిటీ కీలక ప్రకటన చేసింది. మంగళవారం నుంచి ప్రారంభం కావాల్సిన బీ ఫార్మసీ ఫస్టియర్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని వీసీ కే వెంకటేశ్వర్ రావు ప్రకటించారు. ఉదయం ప్రారంభం కావాల్సిన ఎగ్జామ్స్ కొనసాగుతున్నాయని తెలిపారు. తదుపరి ఎగ్జామ్స్ కూడా నిర్వహిస్తామన్నారు. రూ. 10 వేల కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు ఉండగా, ప్రస్తుతం రూ 5 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఓయూ హాస్టల్‌లో కల్తీ ఆహారం

### గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్,నవంబర్4 అక్షరం న్యూస్)

ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ ఆహారం పెడుతున్నారని ఓయూ విద్యార్థులు నిరసన చేపట్టారు. దీంతో ఓయూలో పోలీసులు భారీగా మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థులు నిరసన దిగారు. ఆహారం బాగాలేదని, నాణ్యత పెంచాలని కాంట్రాక్టర్‌కు విద్యార్థులు సూచించారు. కల్తీ ఆహారం తిని అనారోగ్యానికి గురవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌కు, ఓయూ అధికారులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఓయూ ప్రధాన రహదారిపై భోజనంతో కూడి పాత్రలతో నిరసనకు దిగారు. ఆహారం బాగాలేదని చెప్తే.. ఏం చేసుకుంటారో చేసుకోండి అని కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని విద్యార్థులు పేర్కొన్నారు. నాణ్యత లేని కల్తీ ఆహారాన్ని పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## హిందూపురంలో వందేభారత్ స్టాప్

### వెల్లడించిన ఎంపి బికె పార్థసారథి

హిందూపురం,నవంబర్4అక్షరం న్యూస్)

వందే భారత్ రైలు పది రోజుల్లోపు హిందూపురంలో ఆగుతుందని ఎంపీ బీకే పార్థసారథి తెలిపారు. హిందూపురానికి వచ్చిన ఆయన విలేకరలుతో మాట్లాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, తాను రైల్వేశాఖ సహాయమంత్రి సోమన్నతో మాట్లాడామని తెలిపారు. హిందూపురంలో వందే భారత్ రైలును ఆపేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని అన్నారు. రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని అన్నారు. బళ్లారి నుంచి మడకశిర మీదుగా రైల్వే ట్రాక్ పనులు వేగంగా సాగుతాయని అన్నారు. చాకర్లపల్లి రైల్వే గేటువద్ద ÷÷-ల ఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, దీనికి రూ.29 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఏడాదిలోపే పనులు పూర్తవుతాయని అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, రూ.92 కోట్లతో పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, పార్టీ కన్వీనర్ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు ఆనంద్, చంద్రమోహన్, పట్టణాధ్యక్షులు వెంకటేశ్, మంగేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారును ఢీకొన్న ట్రక్కు..ఆరుగురు దుర్మరణం

లక్నో,నవంబర్4అక్షరం న్యూస్)

ఉత్తరప్రదేశ్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బారాబంకిలోని దేవా- ఫతేపూర్ రహదారిపై ట్రక్కు కారును బలంగా ఢకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఇద్దరికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి బారాబంకి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అర్పిత్ విజయవర్గియ తెలిపిన వివరాల ప్రకారం.. ఎనిమిది మందితో వెళుతున్న కారును దేవా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ట్రక్కు బలంగా ఢకొ?ట్టింది. దీంతో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఆరుగురు మృతి చెందారు. మెరుగైన చికిత్స కోసం ఇద్దరినీ వేరే ఆసుపత్రికి తరలించాము. కారు, ట్రక్కు రెండు వాహనాలు వ్యతిరేక దిశలో వస్తున్నాయి. అందువల్లే ఈ ప్రమాదం జరిగింది అని ఆయన అన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని టీచర్‌కు గాయాలు

అల్లూరి,నవంబర్4 అక్షరం న్యూస్)

మక్కువ మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద సాలూరు నుండి వయా మామిడిపల్లి మీదుగా దుగ్గేరు వెళ్లేందుకు వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మక్కువ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆకుల తవిటి నాయుడు గాయపడ్డారు. మంగళవారం తవిటి నాయుడు మధ్యాహ్నం ఇంటికి సరుకులు కొనుగోలు చేసేందుకు వచ్చి తిరిగి వెళుతుండగా, అదే సమయంలో దుగ్గేరు వెళ్లేందుకు మక్కువ ప్రధాన రహదారి వద్ద డ్రైవర్ బస్సును టర్న్ తీసుకోను సందర్భంలో అతనిని ఢకొన్నట్లు తెలుస్తుంది. కవిటి నాయుడు కాలుకు తీవ్ర గాయం కావడంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించిన ట్లు సమాచారం. పోలీసులు దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## విజయగరంలో స్వల్ప ప్రకంపనలు

విజయనగరం,నవంబర్4అక్షరం న్యూస్)

విజయనగరం పట్టణ, మండల పరిధిలో మంగళవారం వేకువజామున 4 గంటల 19 నిమిషాల సమయంలో భూమి కొన్ని సెకండ్ల పాటు కనిపించినట్లు స్థానికులు తెలిపారు. ఆ సమయంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. విజయనగరం పట్టణ ప్రాంతం ఆర్ఎంబి జంక్షన్ , కేఎల్ పురం, టౌన్ లో మరికొన్ని ప్రాంతాల్లోను, విజయనగరం మండల పరిధిలో ముడుదాం, అంబటి వలస , చెల్లూరు మరికొన్ని గ్రామాల్లో కూడా భూమి కనిపించినట్లు ప్రజలు తెలిపిన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

### తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయం ప్రారంభం

### ఫేక్ వీడియోలు సృష్టిస్తే కేసులు తప్పవన్న అనిత

అమరావతి,నవంబర్4(అక్షరం న్యూస్)

రైతుల త్యాగంతోనే రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని రాష్ట్ర హోంమంత్రి అనిత అన్నారు. తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమిస్తాం. ప్రతిపక్షాల ఆరోపణలను దీటుగా ఎదుర్కొంటాం. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం. పోలీసులకు నూతన సాంకేతికతను అందిస్తాం. 6100 పోస్టులను భర్తీ చేస్తున్నాం అని అనిత అన్నారు.ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలాజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

హైదరాబాద్,నవంబర్4అక్షరం న్యూస్)



గత కొన్ని రోజులుగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. సోమవారం స్వల్పంగా పెరిగి రూ.1.23 లక్షల మార్కు దాటిన బంగారం ధర మంగళవారం మళ్లీ దిగొచ్చింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.710 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధరలో రూ.650 మేర కోత పడి రూ..1,12,250కు దిగింది. వెండి ధర ఏకంగా రూ.3 వేల మేర తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి రూ.1,51,000గా ఉంది .హైదరాబాద్, విజయవాడల్లో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,22,460గా ఉంది. 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. రెండు నగరాల్లో వెండి రేట్ కిలోకు రూ.1,65,000 వద్ద కొనసాగుతోంది. మదపర్లు ప్రాఫిట్ బుకింగ్‌కు దిగడం, ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నానాటికీ సన్నగిల్లుతున్న ఆశలు, మళ్లీ పుంజుకున్న డాలర్ వెరసి బంగారం ధరలను తగ్గిస్తున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

## అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ

➢ మొదటి పేజీ తరువాయి

సంఖ్య 15కు చేరింది. మరో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీల ఓట్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చిన సంగతి తెలిసిందే. 'బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముస్లింకు హోంశాఖ ఇచ్చారు. ఇప్పుడు కూడా హోంశాఖను నాకు కేటాయించి ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలి' అని అజారుద్దీన్ సీఎం రేవంత్‌ను కోరినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. తనకు హోం శాఖ ఇస్తేనే ముస్లిం మైనార్టీలు ప్రభుత్వాన్ని నమ్ముతారని, జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అనవసర చర్చలకు తావులేకుండా శాఖల కేటాయింపు వీలైనంత త్వరగా ముగించాలని అజారుద్దీన్ కోరినట్టు తెలిసింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి తన వద్ద ఉన్న కీలక శాఖలు ఎవరికీ ఇచ్చేది లేదని, మైనార్టీ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని చెప్పినట్టు సమాచారం. జూబ్లీహిల్స్‌లో ఓడినా పోయేదేమీ లేదు.. హోంశాఖ మాత్రం ఇంకొకరికి ఇచ్చే ప్రసక్తి లేదని తెగేసి చెప్పినట్టు ప్రచార అవుతున్నది. ఆ మేరకే అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కట్టబెట్టినట్లు తెలుస్తోంది

## జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

➢ మొదటి పేజీ తరువాయి

అడిగిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మీతోనే నిరంతరం ఉండే నవీన్ యాదవ్ గెలిస్తే మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు.

## సిఎం రేవంత్‌తో జర్మన్ కాన్సూల్ బృందం భేటీ

➢ మొదటి పేజీ తరువాయి

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు సీఎం కు జర్మనీ బృందం వివరించింది. హైదరాబాద్ లో ఇన్నోవేషన్ హబ్ గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని సిఎం ఈ సందర్భంగా కోరారు. హైదరాబాద్ లో జర్మనీ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించేందుకు సహకరించాలని జర్మనీ కాన్సుల్ జనరల్ ను ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందన్నారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగంలో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. వీటితో పాటు వొకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించేందుకు సహకరించాలని కోరారు.

## ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం

➢ మొదటి పేజీ తరువాయి

అద్భుతంగా నడిచిన పాఠశాలలు మూతపడేలాగా చేశారని ఆక్షేపించారు. హస్తం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 100 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. ఇవాళ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను ఆగం చేశారని విమర్శించారు. ఆయనకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆఖరి స్థానంలో నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

ఇవ్వనుంది. అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టంగా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందించకుండా ఆందోళనలకు దిగింది.

## జాబ్ క్యాలెండర్ హామీలతో మోసం

➢ మొదటి పేజీ తరువాయి

నియామకాలను మాత్రమే కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. డీఎస్సీ, ఫార్మసీ, గ్రూప్స్ కోసం విద్యార్థులు కష్టపడుతున్నారు. కానీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొన్నటి గ్రూప్-1 పరీక్షల్లో అనేక తప్పులు జరిగాయని, తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. ఇలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించండి. ప్రతిపక్షాల సహకారం కూడా ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. ఇక్కడ లైబ్రరీలో కనీస వసతులు లేవు. మండలాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరం. గతంలో నిజామాబాద్ లైబ్రరీలో జాగృతి తరఫున విద్యార్థులకు లంచ్ ఏర్పాటు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా లైబ్రరీల్లో మిడ్ డే మీల్స్ అమలు చేయాలని సూచించారు. లైబ్రరీలో కరెంట్ పోతే గంటల తరబడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కనీసం జనరేటర్ ఏర్పాటుతో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోమారు వర్షం

➢ మొదటి పేజీ తరువాయి

మారిపోయింది. పలుచోట్ల జల్లులు కురిసాయి. రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కుస్తాయనివాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, నల్లగొండతోపాటు పలు జిల్లాల్లో భారీ వాన కురుస్తున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉదయం భారీ వర్షం పడింది. సుమారు అరగంటపాటు ఈదురు గాలులతో కూడిన వాన కుండపోతగా కురిసింది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. ఇక నల్లగొండ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నది. అరేబియా సముద్రం నుంచి తెలంగాణ వైపు తేమ గాలులు వీస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం నుంచి పొడి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

## నూతన ఎంపీడీఓకు సన్మాన



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 4(అక్షరం న్యూస్) గంగారం మండలం నూతన ఎంపీడీఓ డి వైష్ణవి (గ్రూప్-1)మంగళవారం మాజీ మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్ (ఎంపీపీ ) సువర్ణపాక సరోజన జగ్గారావు సన్మానించారు. ఇటీవల నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు ఇదే మొదటి పోస్టింగ్ ఈనేపథ్యంలో మర్రిగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలసి ఎంపీడీఓ మేడంను మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు శాలువాతో సన్మానించారు. వీరివెంట మర్రిగూడెం మాజీ సర్పంచు మద్దెల సాంబయ్య, గ్రామా కార్యదర్శి పూనెం శ్రవణ్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగ పరుచుకోండి:- ఎస్సై రవి కుమార్

- కేసులు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి
- రాజుపడండి... రాజాల ఉండండి



మహబూబాబాద్ జిల్లా / గంగారం/ నవంబర్ 4()

కొత్తగూడ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈనెల 04.11.2025 నుండి 15.11.2025 తారీకు వరకు మహబూబాబాద్ కోర్టులో మెగా స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందికావున రాజీ పడే కేసులు ఉంటే రాజీపడి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మనవి

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి కుర్చీలను అందజేసిన మాజీ ఉపసర్పంచ్ ఉగ్గే కుమార్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 04 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రాజాపూర్ గ్రామపంచాయతీకి

రాజాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఉగ్గె కుమార్ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా పది కుర్చీలను మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి డి కిరణ్ కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతికి అవసరమైన సామాగ్రిని వ్యక్తిగతంగా అందించడం సమాజంలో మంచి సందేశాన్ని ఇస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రుల స్మరణార్థంగా గ్రామానికి ఉపయోగపడే వస్తువులను విరాళంగా ఇవ్వడం గొప్ప ఆలోచనగా వారు ప్రశంసించారు.గ్రామ పంచాయతి కార్యదర్శి డి కిరణ్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, ఇతరులు కూడా ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాశం ఓదెలు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెల కొమురయ్య, డైరెక్టర్ పుల్లెల సతీష్, మాజీ ఉపసర్పంచ్ సంపత్, మాటేటి రవి, ఎలువాక అజయ్, ఉగ్గే ప్రశాంత్, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామస్థులు పాల్గొని మాజీ ఉపసర్పంచ్ ఉగ్గె కుమార్‌ను అభినందించారు.

## జమ్మికుంట మార్కెట్ యార్డ్ ని సందర్శించిన బిజెపి నాయకులు

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 04/అక్షరం న్యూస్:

జమ్మికుంటలో కురుస్తున్నటువంటి భారీ వర్షానికి మార్కెట్ యార్డ్ ని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు సందర్శించి మార్కెట్ లో పోసినటువంటి వడ్లన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కోలకాలి రాజు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా మార్కెట్ యార్డ్ కు తీసుకొచ్చిన వారి ధాన్యం తడిసిన కానీ వాటిని కొనుగోలు చేయకుండా ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తూ, రైతులను నిండా ముంచుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు చేయాలని రాజు డిమాండ్ చేశారు.తడిసిన వడ్లని ఎలాంటి ఆంక్షలు లేకుండా తేమాతాలు పేరుతో వేధించకుండా మార్కెట్ అధికారులు, సొసైటీ అధికారులు కానీ కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం, బుధవారం రోజు వరకు కోలు కొనుగోలు చేయనట్లయితే రైతులను కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేస్తాం అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, దొంతరవేన రమేష్ యాదవ్, మహిపాల్ రైతులు పాల్గొన్నారు

## పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని సివిల్ కాంట్రాక్టర్ల సమ్మె బాట



పెద్దపల్లి టౌన్ నవంబర్ 04 అక్షరం న్యూస్

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సివిల్ కాంట్రాక్టర్లు సమ్మె బాట పట్టేందుకు సన్నద్ధం అవుతున్నారు. చిన్న, పెద్ద కాంట్రాక్టర్ అనే తేడా లేకుండా పనులు బందు చేస్తామని కాంట్రాక్టర్లు ప్రకటించారు. రెండేళ్ల నుంచి బిల్లులు రాకపోవటంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని వాపోయారు. ప్రభుత్వం పెండింగ్ బకాయిలను విడుదల చేయకుంటే వచ్చే నెల 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పనులు బంద్ చేస్తామని కాంట్రాక్టర్లు హెచ్చరించారు ఈ మేరకు బిల్డర్స్?? అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టర్లు కలెక్టర్ కోయ శ్రీహర్షను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెండింగ్ బకాయిలు ఇప్పించేందుకు కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం పలువురు కాంట్రాక్టర్లు మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి భాగస్వామ్యం కావాలని ఉద్దేశంలో అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు చిత్త శుద్ధితో పని చేస్తున్నారని పేర్కొన్నారు ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేయకపోయినా ఆస్తులను తనఖా పెట్టి బ్యాంకుల్లో లోన్లు తీసుకొని, అప్పులు తెచ్చి పనులు పూర్తి చేశామన్నారు. కానీ ప్రభుత్వం రెండేళ్ల నుంచి పూర్తి చేసిన పనులకు డబ్బులు ఇవ్వటం లేదని వాపోయారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుంటే అత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలోని మున్సిపల్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పరిధిలో చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి రూ. 200 కోట్లకు పైగా బిల్లులు రావాలని వెల్లడించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్లు పులి దేవేందర్‌రెడ్డి, జీ రాజిరెడ్డి, కే హన్మంతరావు, మల్క రాజేశం, ఉపేందర్‌రెడ్డి, నారాయణ, ప్రదీప్, బయ్య కొమురయ్య, కనకయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు

## నేత్రదాత కుటుంబానికి అభినందన జ్ఞాపిక అందజేత



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 04 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కేశెట్టి రాజేశ్వరి ఈ లోకాన్ని విడిచిపెట్టినా, ఆమె చూపు మాత్రం సజీవంగానే ఉంది. ఆమె అమూల్యమైన నేత్రాలను దానం చేయడం ద్వారా ఇద్దరు వ్యక్తుల జీవితాల్లో వెలుగు నింపిన ఈ సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలిచింది. మంగళవారం మానవతా భావంతో చేసిన ఈ మహోన్నత నిర్ణయాన్ని గుర్తిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్‌పూర్, సదాశయ ఫౌండేషన్ సంయుక్తంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, జాతీయ కార్యదర్శి లింగమూర్తి చేతుల మీదుగా నేత్రదాత కుటుంబానికి అభినందన జ్ఞాపికను అందజేశారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మనిషి తన జీవితంలో సేవ చేయడం గొప్పది, కాని మరణానంతరం కూడా మరొకరికి వెలుగు ఇవ్వడం అత్యున్నతమైన సేవ. ఇలాంటి నిర్ణయం తీసుకున్న కేశెట్టి రాజేశ్వరి కుటుంబం సమాజానికి ప్రేరణగా నిలిచింది అని పేర్కొన్నారు.అలాగే వారు కుటుంబ సభ్యులైన కుమారులు సత్యనారాయణ, నాగరాజు, కుమార్తెలు అరుణ, స్వరూప, స్వప్న లకు ఇతర కుటుంబ సభ్యులకు,బంధువులకు లయన్స్ క్లబ్ సదాశయ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, సానా రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,దొంతుల సురేష్,కొత్త కమలాకర్, బంధువులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని నేత్రదాత కుటుంబానికి గౌరవప్రదంగా నివాళి అర్పించారు.

## పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- సీఎంఆర్ రైస్ డెలివరీ లో అగ్రస్థానంలో నిలిచిన పెద్దపల్లి
- సిఎంఆర్ రైస్ డెలివరీ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-04 అక్షరం న్యూస్‌బీ

2024-25 ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2024-25 ఖరీఫ్ పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పై అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల యాజమాన్యం తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లిలిఖరీఫ్ 2024 సీజన్ సంబంధించి 99.5 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సీఎంఆర్ డెలీవరి లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని , దీనికి కృషి చేసిన మిల్లర్లకు, అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.జిల్లాలోని 11 రైస్ మిల్లుల పరిధిలో మరో 29 ఏసికే రైస్ సరఫరా పెండింగ్ ఉందని, పెండింగ్ రైస్ డెలివరీ కూడా గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. రబీకి సంబంధించి రైస్ డెలివరీ కూడా గడువు లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కేటాయింపు కు బ్యాంకు గ్యారంటీ అందించడం తప్పనిసరిగా ఉందని కలెక్టర్ తెలిపారు. మిల్లర్లందరు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తపాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలోని ఉపాధి అవకాశాలను యువత వినియోగించుకోవాలి

- జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్
- జాబ్ మేళాకు విశేష స్పందన



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -04 అక్షరం న్యూస్‌బీ

ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువతీ, యువకులు వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ తెలిపారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో మెడ్ ప్లస్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన వచ్చినట్లు జిల్లా ఉపాధి అధికారి తెలిపారు. వివిధ ప్రాంతాల అభ్యర్థులు ధృవ పత్రాలతో పాల్గొన్నారని, కంపెనీ ప్రతినిధులు ఎంపిక విధానం , ఉద్యోగం గురించి వివరించి ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మెడ్ ప్లస్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజుల పాటు సిసిఐ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పత్తి కొనుగోలు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-04 అక్షరం న్యూస్‌బీ

రాబోయే 3 రోజుల పాటు జిల్లాలోని మార్కెట్ యార్డులు, సీసీ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి తెలంగాణ రాష్ట్ర పత్తి జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిన్నింగ్ మిల్స్, సిసిఐ, ప్రైవేటు కొనుగోలు నిలిపి వేస్తున్నామని అసోసియేషన్ వారు తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు. సీసీఐ విధించిన నిబంధనలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 విధానం , పక్క జిల్లాల రైతులను అనుమతి అనుమతించడం, పత్తి రైతు ఎకరానికి 7 క్వింటాలు అమ్ముకునే వీలు కల్పించడం విషయంలో సీసీఐ వారు కఠినంగా ఉన్నందున వెంటనే ఈ విషయంలో వెసులుబాటు కల్పించేంత వరకు పత్తి కొనుగోలు నిలిపేస్తున్నామని జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ అంశాలను రైతులు గమనించి రాబోయే మూడు రోజుల వరకు పత్తిని మార్కెట్ యార్డ్ , తీసుకు రాకూడదని, తదుపరి కొనుగోలు తేదీలను మరల ప్రకటించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి కాటన్ మార్కెట్ కమిటీ కార్యదర్శులు, పోలీస్ శాఖ రవాణా శాఖ ఫైర్ శాఖ అగ్నిమాపక శాఖ సీసీఐ అధికారులు మరియు జిన్నింగ్ మిల్లు ఓనర్లు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ నీ విజయవంతం చేయాలి

- జిల్లా అధ్యక్షులు కట్టేకోలా మధు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 04 అక్షరం న్యూస్

నవంబర్ 26 న జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఢిల్లీ లొ చేపట్టిన రాజ్యాంగ హక్కుల సాధన ను విజయవంతం చేయాలనీ జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కట్టేకోలా మధు అన్నారు. మంగళవారం పెద్దపల్లి పాత మండల పరిషత్ కార్యాలయంలొ ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మధు మాట్లాడుతూ పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయి లొ మాల ల కమిషన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు. ప్రైవేట్ రంగం లొ రిజర్వేషన్ చట్టం తీసుకొని రావాలని, ఎస్సి రిజర్వేషన్ స్థానాన్ని 15 నుండి 20 శాతనికి పెంచాలన్నారు. ఢిల్లీ లొనీ జంతర్ మంతర్ వద్ద జరిగే సభలొ మాలలు ప్రతి ఒక్కరు పాల్గొనీ విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లొ జిల్లా ప్రధాన కార్యదర్శి అముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మద్దెల నర్సయ్య, గీస రాజు,రామకృష్ణ, రాజన్న, సురేష్, శీలం శంకర్, సాంబ శివ రావు, అప్పల పోచమల్లయ్య లతో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు

## చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 4/అక్షరం న్యూస్ :-

జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు-2025 లో భాగంగా టాలెంట్ టెస్ట్ యొక్క పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉదయం జెడ్. పి. హెచ్. ఎస్ కల్వల లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు, చిర్రా యాకాంతం గౌడ్ , ప్రధాన కార్యదర్శి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ హాజరై పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంను ఉద్దేశించి బండారు నరేందర్ మాట్లాడుతూ, విద్యార్థుల లో సైన్స్ పట్ల అవగాహన,శాస్త్రీయ దృక్పథం పెంపొందించటానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను ప్రతీ సంవత్సరము జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తూ ఉంటుంది.దీనిలో సెన్స్,మ్యాథ్స్ ,సంబంధిత సబ్జెక్టు ప్రశ్నలు వుంటాయి.8,9,10వ తరగతి వారికి పాఠశాల స్థాయిలో పరీక్ష వుంటుంది.దానిలో భాగంగానే నవంబర్ 7న పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.దీనికి ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాల ల యాజమాన్యాలు సహకరించాలని అన్నారు.అధ్యక్షులు చిర్రా యా కాంతం గౌడ్ విద్యార్థుల లో శాస్త్రీయవైఖరులను పెంపొందించడానికి,సమాజంలో మూఢనమ్మకాలు ప్రాలద్రోలడానికి జన విజ్ఞాన వేదిక చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. ఈ నెల 7వ తేదీన పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ కు విద్యార్థులను సిద్ధం చేయాలని సబ్జెక్టు సంబంధిత ఉపాధ్యాయులను కోరడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో చెకుముకి టెస్ట్ జిల్లా కన్వీనర్ సురేష్,మండల గౌరవ అధ్యక్షులు గనె యాదగిరి, ఉపాధ్యక్షులు చందర్ , మండలశాఖ కోశాధికారి మోహనకృష్ణ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సదానందం ,రాజేంద్రాచారీ ,రాములు, నాగేందర్,అలీ , జె. వి. వి. సమతా కన్వీనర్ గనె పావన, పార్వతి, రాధ మేడం తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన రైతు పండించిన పంటలను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

- శివారపు శ్రీధర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 4/అక్షరం న్యూస్ :-కురిసిన వర్షానికి మార్కెట్లో పోసిన రైతు పంటలు తడిసి పోయింది అంతకుముందే పరిశీలనకు వచ్చినటువంటి సివిల్ సప్లై వారు ప్రేమ పేరుతో రైతుల పంటలు కొనుగోలు చేయక పోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న మొక్కజొన్న తడిసి రైతు ఇబ్బందులు పడుతున్నారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బృందం మార్కెట్లో పరిశీలన చేసి తడిసినటువంటి సరుకుల్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికే 2025లో రైతు పంట ప్రారంభం నుండి నేటి వరకు అనేక ఖర్చులు పెట్టి పంటలు పండించినప్పటికీ సరైనటువంటి దిగుబడి రాక ప్రారంభంలో యూరియా కోసం ఇతరత్రా ఎరువుల కోసం రైతు పాడుగాపులు వ్రాసిన దొరకనటువంటి స్థితిలో పండించిన ఆ కొంత పంటను పంటచేళ్లలో కోతులు భారీ నుండి సైతం రక్షించుకొని మార్కెటకుని వస్తే తీరా పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు పడటం పడి మార్కోట్లో కూడా రైతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది ఇలాంటి సమయంలో రైతుకు ఎలాంటి లాభం లేనటువంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని అన్నారు ఇప్పటికైనా రైతు పండించిన పంటలన్నీ ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు, బొల్లం భద్రయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 4/ అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి మండల పరిధిలో ని శివనగర్ అడవిలింగాల గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చై ర్మన్ ఏగుల నర్సింలు మంగళవారం సం దర్శించారు ఈ సందర్భంగా అకాల వర్షాల వల్లరైతులు కొనుగోలు కేంద్రాలలో తెచ్చిన వరిధాన్యం తడిసి మొలకెత్తడంతో దానిని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట క్లస్టర్ ఆఫీసర్ జి శ్రీనివాస్ సీఈఓ వి శ్వనాథం సిబ్బంది మల్లేష్ సత్యం తదిత రులు రైతులు పాల్గొన్నారు

## అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి
- అనుమతి లేకుండా ఇసుకన తరలిస్తున్న రెండు టాక్టర్లను సీజ్ చేసి యజమానులపై కేసు నమోదు

కరీంనగర్/వీణవంక/నవంబర్ 04/అక్షర న్యూస్:

వీణవంక మండల కేంద్రంలోని మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏపీ15 టి సి2533 నెంబరు టీఎస్02 ఈ హెచ్ 6123 నెంబర్ గల ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు, ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని బుర్రా అరవింద్ గ్రామం ఊటూరు , కోట సంపత్ గ్రామం వేగురుపల్లి లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో డైట్ సెంటర్ నిర్వాహకుడు ఎక్కడ

- సమయం గడిచిన గాని ఒప్పందం శూన్యం
- అందుబాటులో లేని , నిర్వాహకుడు అధికారులు అండదండలతో కాలయాపన
- కాంట్రాక్టర్ల కుమ్మక్కు.. బినామీ పేర్లతో అక్రమార్జన
- అధికారుల చర్యలు శూన్యం
- పాత టెండర్ దారుడు డైట్ రోగులకు దిక్కు



హుస్నాబాద్/సిద్దిపేట/ నవంబర్ 04(అక్షరం న్యూస్)

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి డైట్ టెండర్లపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. గతనెల 11న ప్రారంభమైన టెండర్ల ప్రక్రియ అదే నెల 20న ముగియగా కాంట్రాక్టు దక్కించుకున్న వ్యక్తి,ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు అగ్రిమెంట్ చేసుకోవాలి. కానీ ఇంతవరకు కూడా అగ్రిమెంట్ చేసుకోకపోవడం చర్చనీయాశంగా మారింది.టెండర్ దక్కించుకున్న వ్యక్తి అందుబాటులో లేదనే విషయం తెలుస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన గడువుకి టెండర్దారుడు అగ్రిమెంట్ చేసుకోవాలి. కానీ డైట్ శాఖకు సంబంధించిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. అగ్రిమెంటు సమయం దాటిపోయిన గాని అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నార్థకంగా మారింది! ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో పాత కాంట్రాక్టర్ డైట్ సెంటర్లోని రోగులకు మెరుగైన ఆహారాన్ని అందిస్తున్నాడు. దీనిపై వెంటనే డైట్ సెంటర్లకు సంబంధించిన అధికారులు స్పందించి, టెండర్దారుపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గోదావరిఖని ప్రెస్ క్లబ్ బాయ్ దస్తగిరి ఇక లేరు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గత 30 సంవత్సరాలుగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆఫీస్ బాయ్ గా పని చేస్తున్న దస్తగిరి మంగళవారం తెల్లవారుజామున గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న దస్తగిరి గుండెపోటు రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మరణించారు ఆయనకు భార్య కూతురు కొడుకు ఉన్నారు. గోదావరిఖని శివాజీ నగర్ లో నివాసముండే దస్తగిరి గత 30 సంవత్సరాలుగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆఫీస్ బాయ్ గా తన జీవితాన్ని అంకితం చేసాడు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ నిర్వహించిన కొన్ని వందల కార్యక్రమాల్లో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఆదివారం సెలవు రోజుల్లో తప్ప 30 సంవత్సరాలుగా క్లబ్ ఏ రోజు మూతపడకుండా నడిపించడంలో దస్తగిరి పాత్ర ప్రధానం. రెండు మూడేళ్ల కోసారి జరిగే ప్రెస్ క్లబ్ ఎన్నికలలో ఎన్ని కార్యవర్గాలు మారిన ఆయా కార్యవర్గాలతో కలిసిమెలిసి పనిచేస్తూ ప్రెస్ క్లబ్ లో జరిగే ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడంలో ఆయన సహకారం మర్చిపోలేనిది. ప్రతిరోజు ప్రెస్ మీట్లు, క్లబ్ హాల్ లో జరిగే కార్యక్రమాలు పత్రికా ప్రకటనలు విలేకరులకు అందిస్తూ తన విధులు సక్రమంగా నిర్వహించేవారు. గోదావరిఖనిలో ఉండే 120 జర్నలిస్టులకే కాకుండా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కార్మిక సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులకు తలలో నాలుకల మేదిలేవారు. స్వచ్ఛంద సంఘాలు యూనియన్లు విద్యార్థి సంఘాలు కళాకారుల సంఘాల అందరికీ దస్తగిరి అంటే తెలుసు. సస్తగిరి మృతి పట్ల పలువురు సీనియర్ జర్నలిస్టులు సంతాపం ప్రకటించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ కార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్ సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లచ్చయ్య జక్కం మారుతి సత్యనారాయణ వేల్పుల నారాయణ పారుపల్లి రాజలింగం బి చంద్రమౌళి విజయ్ కుమార్ పిట్టల రవీందర్ ఎస్ కుమార్ రాజేష్ రామ్ శంకర్ కోల లక్ష్మణ్ దయానంద్ గాంధీ రవీందర్ రెడ్డి మాదాసు రామ్మూర్తి వంశీ మల్లిక్ మాధవరావు చంద్రశేఖర్ రెడ్డి గడ్డం శ్యామ్ ఎం సత్యనారాయణ మామిడి కుమారస్వామి చంద్రశేఖర్ తదితరులు సంతాపం ప్రకటించారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ.. కార్యదర్శులకు పెనాల్టీలు

- ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక




ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 04(అక్షరం న్యూస్) ఓదెల ఎంపీడీవో సమావేశ మందిరంలో ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజికటానికి ప్రజావేదికను బుధవారం నిర్వహించారు

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ.. కార్యదర్శులకు పెనాల్టీలు వేశారు మీ సందర్భంగా . 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు రూ4.97 87230..కోట్లతో జరిగిన వివిధ పనులపై ఆరు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి తిరిగి డబ్బులు అన్యాయమా కాదా అని సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో ఈ సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన పనులన్నీ మండల కేంద్రంలోని మండల పజాపరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక ఓపెన్ ఫోరంగా నిర్వహించారు. ఏ పి డి సత్యనారాయణ పలు అంశాలపై మాట్లాడారు. సభ్యులు తనిఖీ నివేదికలను అధికారులకు చదివి వినిపించారు. పంచాయతీ కార్యదర్శులు, టీఏలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, పలు గ్రామాల్లో రిజిస్టర్‌లు సక్రమంగా నిర్వహించకపోవడం గమనించామని తెలిపారు. అనంతరం ఏపిడి మాట్లాడుతూ తనిఖీల్లో నిర్లక్ష్యం చేసిన కార్యదర్శులకు జరిమానాలు విధించినట్లు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలు కలిపి రూ.22589 పెనాల్టీ విధించగా, రికార్డుల ఆధారంగా రూ.పెనాల్టీ రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏపిడి సత్యనారాయణఅంబుడ్స్ మెన్ శరత్ జిల్లా విజిలెన్స్ అధికారి కొమురయ్య హరికృష్ణ ఎస్ఆర్పి మౌనిక ఎంపీడీవో తిరుపతి ఎంపీవో ఎండి షబీర్ భాష టి ఏ లు, ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, డీఆర్పీలు, పీఆర్పీలు, ఉపాధి హామీ హక్కుదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలపరిసరాలపరిశుభ్రత పాటించాలి

**ఎంపీడీవో : తాహెరా బేగం**





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 3/అక్షరంన్యూస్:

పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎంపీడీవో తాహెరా బేగం సూచించారు ఎల్లారెడ్డి మండల పరి ధిలోని జంగమయ్యపల్లి గ్రామంలో మంగ ళవారం ఆమెఎంపీఓ ప్రకాష్ తో కలిసిపర్య టించారు అంగన్వాడి కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీ లించారు విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వ హించాలని పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు అనం తరం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు ఈ సందర్భం గా మాట్లాడుతూమొదటి విడతలోమంజూ రైనఇందిరమ్మఇండ్లనిర్మాణాలు ప్రారంభిం చని లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేప ట్టాలని సూచించారు ఇల్లు లేని పేదలకు ప్ర భుత్వంఇళ్లను అందించాలనే లక్ష్యంతో ఇం దిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి ఇదొక సువర్ణ అవకాశమని అర్హులందరూఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నా రుఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వెంటనే నిర్మాణాలు చేపడితే సకాలంలో ఆర్థిక సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుంద న్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి ఎంపీడీవోను శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కా ర్యక్రమంలో ఎంపీఓప్రకాష్ గ్రామ పంచాయ తీ కార్యదర్శి సందీప్ ఏఎంసీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి ఇందిరమ్మ కమిటీసభ్యు లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు
- ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ సంబరాలు




కరీంనగర్/హుజురాబాద్/ నవంబర్04/అక్షరం న్యూస్,:

జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజె) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ లోని ఫెడరేషన్ కార్యాలయంలో మంగళవారం వజ్రోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు.

ముందుగా జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ కె. విక్రమ్ రావుకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాపురావు మాట్లాడుతూ... ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. దేశంలోనే 28 రాష్ట్రాల తో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ లోని జర్నలిస్టుల సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజె కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ వస్తున్నదన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణం అమలు చేయాలి. జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలి. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గత సంవత్సరంన్నర కాలంగా అక్రిడేషన్లను పొడిగించడం సరికాదన్నారు. వెంటనే నూతన అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు, కొమ్ము గణేష్, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు శంకర్ రెడ్డి, సతీష్, జీవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మూలమలుపులు!



**హుస్నాబాద్/సిద్దిపేట నవంబర్ 04(అక్షరం న్యూస్)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల చాలా చోట్ల ప్రమాదకరమైన మూలమలుపులు ఉన్న ఈ రహదారిలో ప్రధానంగా మూలమలుపుల వద్ద కనీస సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం ఈ ప్రమాదాలకు మరొక కారణంగా చెప్పవచ్చు.మూలమలుపు ఎదురు వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనపడక పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.ఎటువంటి మలుపులు సూచించే బోర్లు లేకపోవడంతో పగలు రాత్రి వేళలో వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి హుస్నాబాద్ బైపాస్ రోడ్ లో గల ప్రధాన రహదారిలో ప్రధాన మలుపులు ఉన్న చోట సూచన బోర్లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రజలు కోరుకున్నారు.

## మంచిర్యాలలో విప్లవ విద్యార్థి అమరుల వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ




**జ్యోతి నగర్ ఎన్టిపిసి, నవంబర్ 4: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మంచిర్యాల జిల్లాకేంద్రంలో విజృంభణ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విప్లవ విద్యార్థి అమరుల వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త కే. మహేష్ మాట్లాడుతూ, “నవంబర్ నెలను అమరుల మాసంగా జరుపుకుందాం. విద్యా రంగం క్షీణిస్తోంది. పాలకుల అవినీతి, హాస్టల్ భవనాల దయనీయ స్థితి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోంది. జార్జి రెడ్డి, జంపాల, రంగవల్లి, వీరన్న, మధుసూదన్ ల ఆశయాలను అనుసరించి విద్యా పరిరక్షణ కోసం ముందుకు సాగుదాం” అని పిలుపునిచ్చారు.నవంబర్ 10న సూర్యాపేట జిల్లా నకిరేకల్‌లో జరగబోయే అమరుల సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఆదిత్య, అంజన్న, విగ్నేష్, కార్తిక్, బన్నీ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి .. ప్రచారంలో బాబర్ సలీం పాషా



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా టీపీసీసీ నేతృత్వంలో నియమించిన డివిజన్ ఇంచార్జిలతో ఈ రోజు హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి , ఐ ఎన్ టి యు సి జాతీయ ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ ప్రతి ఓటర్‌ను చేరుకోవాల్సిందిగా, డోర్ టు డోర్ ప్రచారాన్ని వేగవంతం చేయాలని, ప్రతి వందమంది ఓటర్లకు ఒక ఇంచార్జ్‌ను నియమించాలని సూచించారు.సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ తనకు బాధ్యతగా అప్పగించిన 5 బూత్‌లలో ప్రతిరోజూ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నామని, ఓటర్ మ్యాపింగ్ పూర్తయిందని, ప్రతి వందమంది ఓటర్లకు ఒక ఇంచార్జ్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.అలాగే, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం అత్యధిక ఓట్లు సాధించేలా కృషి చేస్తున్నామని వివరించారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

- **ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి**




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబర్ 04 :**

ప్రయోజకుడైన శిష్యుడు తారసపడి నమస్కారం చేసి పలుకరించినపుడు పొందే అనుభూతి అనిర్వచనీయం కనుక ఉపాధ్యాయ వృత్తిలో లభించే సంతృప్తి వెలకట్టలేమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు, 39 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి న డాక్టర్ పారుపల్లి రవీందర్ మండలంలోని కుర్చపల్లి ప్రభుత్వ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ గా పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జి చంద్రబాను అధ్యక్షత వహించగా వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ రవీందర్ చేసినసేవలు కొనియాడారు, సర్వీసుతో ఉన్న ఉపాధ్యాయులు టెట్ సమస్యపై కంగారు పడాల్సిన అవసరంలేవని దీనికోసం ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని . ఎమ్మెల్సీ గా నా శక్తి మేరకు కృషి చేసి టెట్ సమస్యను పరిష్కరిస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. తెలుగు యూనివర్సిటీ ప్రొఫెసర్ బట్టు రమేష్ మాట్లాడుతూ సమాజంత మార్పు కోసం పని చేసేది ఉపాధ్యాయుని దేనని అన్నారు. సమాజ అభివృద్ధికి ఉపాధ్యాయల కృషి ఎంతో ఉందని అన్నారు, రవీందర్ ఉపాధ్యాయుడిగా ఉండి నిరంతరం చదువుతు ఎ. ఫిల్, మరియు డాక్టరేట్ పట్టాతో పాటు గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు. ఉపాధ్యాయుడునిరంతరం అధ్యయనం చేసి తరగతి గదిలో ఉన్నత మైన బోధన చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్ ,ఏఎంసీ చైర్మన్ కొండం స్వరూప రవికుమార్, ఉపాధ్యాయ సిబ్బంది సతీష్ కుమార్,దూడయ్య కళింగం,రఫియా షాహిదా బేగం ,నీరజ, సుదర్శన్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబుతో

# కలిసి ప్రచారంలో పాల్గొన్న మక్కాన్సింగ్





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమాజిగూడ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ పార్క్ మరియు డి-పార్క్ ప్రాంతాల్లో మంత్రి శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మక్కాన్సింగ్ పర్యటించారు.ఈ సందర్భంగా పార్కుల్లో వ్యాయామం చేస్తున్న వర్కర్స్ తో సమావేశమై, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , అడ్లూరి లక్మన్ కుమార్ , మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్ , మైనంపల్లి హనుమంతరావు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# రైతులతో భేటీ అయిన మనాలి ఠాకూర్





- **రైతు, కూలీల సమస్యల పరిష్కారానికి కృషి**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 4: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ మంగళవారం అంతర్గాం మండలం మధిర్యాల గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని రైతులు, రైతు కూలీలు, మహిళలు, యువతతో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ι“రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది, రైతు కూలీ సుఖంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. ప్రజల సమస్యల పరిష్కారానికి రాజ్ ఠాకూర్ గారు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి ఇబ్బంది మా దృష్టిలో ఉంది. వాటిని త్వరగా పరిష్కరించే దిశగా మేము కట్టుబడి ఉన్నాం” అని తెలిపారు.రైతులు మరియు కూలీల సమస్యలను ఓర్పుతో విన్న ఆమె, ప్రతి అంశాన్ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారికి తెలియజేసి త్వరితగతిన పరిష్కారం చేపిస్తామని హామీ ఇచ్చారు.మహిళలతో కూడా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా ఆత్మనిర్భరత, ఉపాధి పథకాలు మరియు గ్రామాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై చర్చించారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా వినిపించి స్పందించినందుకు మనాలి ఠాకూర్ కి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో ఆప్యాయంగా మసలుకున్న ఆమె, “ప్రతి కుటుంబం సుఖంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను” అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా వైద్య అధికారి డాక్టర్ వాణిశ్రీ ఆకస్మిక తనిఖీ

- జూలపల్లి పీహెచ్‌సీని సందర్శించి ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 4 అక్షరం న్యూస్‌బీ**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ మంగళవారం జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం అక్కడ నిర్వహించిన ఆశా కార్యకర్తల మంత్లీ సమావేశంలో పాల్గొని, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలను ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయడం అత్యవసరమని సూచించారు. గర్భిణీలకు మొదటి రెండు ఆరోగ్య పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మూడవ మరియు నాలుగవ పరీక్షలను జిల్లా ప్రధాన ఆసుపత్రి పెద్దపల్లిలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరీక్షల కోసం గర్భిణీల తరలింపుకు 102 ప్రభుత్వ వాహన సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల వారీగా జ్వరాల సర్వే నిర్వహించి ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని సూచించారు. తగ్గని దగ్గు, జ్వరం లేదా బరువు తగ్గిన వారిని స్పూటం పరీక్షలకు పంపించి క్షయవ్యాధి నిర్ధారణ చేయాలని సూచించారు. డ్యూ లిస్టు ప్రకారం చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు 100% వేయాలని, ఎవరూవ్యాక్సిన్ డ్యూ లేకుండా చూసుకోవాలని డాక్టర్ వాణిశ్రీ తెలిపారు. అసంక్రమిక వ్యాధులపై సర్వే కొనసాగించాల్సి ఉందని, మధుమేహం మరియు రక్తపోటు ఉన్నవారికి మందులు సక్రమంగా అందించి, ఫాలోఅప్ వివరాలు ఏఎన్ఎమ్‌లు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సంపత్, సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పత్తి సాగుతో సుస్థిర దిగుబడులు సాధ్యం

- రైతు విజ్ఞాన కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త శ్రీలత



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబరు 4:**

అధిక సాంద్రత పత్తి సాగుతో సుస్థిర దిగుబడులు సాధ్యమని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి.శ్రీలత అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం. రైతు విజ్ఞాన కేంద్రం-యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో మండలంలోని కంచనపల్లిలో కేంద్రీయ పత్తి పరిశోధనా సంస్థ ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా అధిక సాంద్రత పత్తి సాగు విధానం' పై మంగళవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగును జిల్లా వ్యాప్తంగా మరింత విస రించాలని, అధిక సాంద్రత సాగులో మొక్కలు, వరుసల మధ్య దూరాన్ని తగ్గించి ఎకరాకు ఎక్కువ మొక్కలు వచ్చే విధంగా విత్తుకోవాలని అన్నారు. ఎకరాకు 25 వేల నుండి 35 వేల మొక్కలు ఉండేలా విత్తుకోవాలని, దీంతో వర్షాధారంగానే ఎకరాకు 9 నుండి 13 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చునని, కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహకంగా ఎకరాకు రూ. 5 వేలను రైతు ఖాతాలో జమ చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో స్టేషన్ఫన్సూర్ ఏడిఏ వసంత సుగుణ. ఏవో శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కరుణాకర్, కిషన్ రావు, మాజీఎంపిటిసి లు నాగేశ్వరరావు, ప్రభాకర్, లోనె రవీందర్, రైతులు అంజిరెడ్డి, సోమిరెడ్డి, నర్సిరెడ్డి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు

## మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-04 అక్షరం న్యూస్‌బీ**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ కలెక్టర్ వనజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మంథని , సుల్తానాబాద్, గోదావరిఖని, ఓదెల, ధర్మారం, శ్రీరాంపూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ , పారిశుధ్య పనులు డిసెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండం నగరంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సివరేజి, సెప్టిక్ ట్యాంక్, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు. 5 ఇంక్లైన్ కాలనీ లో అసంపూర్ణంగా వివిధ దశల్లో వున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులు నిర్మించుకునేలా అలాట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, ఆర్ అండ్ బి ఇ ఇ బావ్ సింగ్ ,రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ తో పంట నష్టపోయిన రైతులను అదుకోవాలి




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), నవంబరు 04:**

మొంథా తుఫాన్ పంట నష్టపోయిన రైతులను అదుకోవాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు పొదల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ తో నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని, ఎలాంటి షరతులు లేకుండా తడిసిన వరి ధాన్యంతో పాటు పత్తిని కొనుగోలు చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు మంగళవారం తహసీల్దార్ ఫణికిషోర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు పొదల నాగరాజు మాట్లాడుతూ మండలంలో తుఫాన్ ప్రభావంతో చేతికి అందివచ్చిన పంటలు నీట వ నగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర సర్వేతో పంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని అదుకోవాలని, వరి, పత్తి రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కడారి అయిలయ్య, లవకుమార్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతిపై వెళుతున్న ప్రాజెక్ట్ ఆఫీసర్ కు ఆత్మీయ సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 04 అక్షరం న్యూస్:**

రామగుండం-3 ఏరియా లోని ఓ.సి. పి-2 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ, కార్పోరేట్ ఆర్ అండ్ డి విభాగం జనరల్ మేనేజర్ కార్యాలయానికి పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సి.హెచ్.వెంకటరమణ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, వివిధ విభాగాల అధిపతులు మంగళవారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం ఎం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, జనార్ధనరెడ్డి, రాజారెడ్డి, మురళికృష్ణా, రాజేంద్ర కుమార్, సి. జె.సురేఖ, సుదర్శనం, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బిరుద్దీన్, ఉదయ భాస్కర్, చంద్ర శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కళారత్నం రాధాకృష్ణకు ఘన సత్కారం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

2026 ఏప్రిల్ లో ఉద్యోగ విరమణ చేయబోతున్న సింగరేణి క్రీడా, కళాకారుడు ఆర్జి-3 ఏరియా ఓసిపి-1 కన్వేయర్ ఆపరేటర్ కొండ్ర రాధాకృష్ణను మంగళవారం ఘనంగా సన్మానించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి సిఈఆర్ క్లబ్ లో నిర్వహిస్తున్న సింగరేణి కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీల సందర్భంగా పలు ఏరియాల నుండి హాజరైన కళాకారులు రాధాకృష్ణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాధాకృష్ణ ఒక క్రమశిక్షణ కలిగిన క్రీడా, కళాకారుడని, 1992లో సింగరేణి సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటి నుండి కళలలో రాణిస్తూనే క్యారంబోర్డు, టేబుల్ టెన్నిస్, హాకీ క్రీడాకారుడిగా రాణించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొని పలు పతకాలు సాధించాడన్నారు. కోల్ ఇండియా సాంస్కృతిక పోటీలలో లలిత గీతాలు, గజల్ గాయకుడిగా పాల్గొని పలు పతకాలు సాధించాడని కొనియాడారు. ఉద్యోగ విరమణ పేరుతో ఒక మంచి కళాకారుడు దూరమవుతున్నా.. ఉద్యోగ విరమణ అనేది అనివార్యమని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కళాకారులు చంద్రపాల్, బత్తుల రమేష్, అల్లం రమేష్, కేఎల్ఎన్ ప్రసాద్, సంగ రాజ సమ్మయ్య, వాసాల రమేష్, తాళ్లపల్లి నారాయణ, అడిచర్ల శ్రీనివాస్, కుమారస్వామి, ఓదెలు, కాసిపాక రాజమౌళి, అంజన్న, రాయమల్లు, కట్ట రాజు, మల్లి, సిరిపురం శ్రీనివాస్, మేడ మల్లేష్, దేవయ్య తదితరులు పాల్గొని రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఓసిపి-1లో ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన ఎన్.రాధాకృష్ణ మందమర్రి ఏరియా జీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఐఎన్టీయూసీ, రెసిడెన్షియల్ కమిటీ, మైన్స్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఉయ్యాల కుమారస్వామి, ఆర్జి-3, ఏపీఏ రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బత్తుల రమేష్, అడ్రియాల ప్రాజెక్టు మైన్స్ కమిటీ మెంబర్ తిప్పని ఓదెలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాధాకృష్ణ పోటీలలో ఆలపించిన లలితగీతం, గజల్ ప్రేక్షకులను విశేషంగా అలరించాయి.

## ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక సమీక్షా సమావేశం

- గర్భిణీలకు ఎర్లీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 4 అక్షరం న్యూస్‌బీ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి మరియు సిబ్బందితో కలిసి వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షించి, తదుపరి చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలను ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు. గర్భిణీలకు మొదటి రెండు ఆరోగ్య పరీక్షలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మూడవ మరియు నాలుగవ పరీక్షలు జిల్లా ప్రధాన ఆసుపత్రి, పెద్దపల్లిలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరీక్షల కోసం గర్భిణీల తరలింపుకు 102 ప్రభుత్వ వాహన సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇంటి ఇంటి జ్వరాల సర్వే నిర్వహించి, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని సూచించారు. తగ్గని దగ్గు, జ్వరం లేదా బరువు తగ్గిన వారిని స్పూటం పరీక్షలకు పంపించి, క్షయవ్యాధి నిర్ధారణ చేయాలని సూచించారు. అలాగే చిన్నపిల్లలకు డ్యూ లిస్ట్ ప్రకారం వ్యాధినిరోధక టీకాలు 100% వేయాలని, ఎవరూ వ్యాక్సిన్ డ్యూ లేకుండా చూసుకోవాలని డాక్టర్ వాణిశ్రీ స్పష్టం చేశారు. అసంక్రమిక వ్యాధులపై సర్వే కొనసాగించాలన్నారు. మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి మందులు సక్రమంగా అందించి, ఫాలో అప్ వివరాలు ఏఎన్ఎమ్‌లు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, యూ.పి.హెచ్.సి వైద్య అధికారి డాక్టర్ సంయుక్త, ఏఎన్ఎమ్‌లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధుల నియంత్రణపై సమీక్షా సమావేశం

- జ్వరాలతో బాధపడుతున్నవారికి రక్త నమూనాలు సేకరించాలి
- ...జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 4 బీఅక్షరం న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈ రోజు కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంపై నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పురుష ఆరోగ్య కార్యకర్తలు మరియు ల్యాబ్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ మాట్లాడుతూ, ఆరోగ్య కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి జ్వరాలు ఉన్నవారిని గుర్తించి రక్త నమూనాలు సేకరించాలని సూచించారు. అనుమానితులకు మలేరియా, డెంగ్యూ రాపిడ్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే "డ్రై డే ఫ్రై డే" కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్‌లు ఆరోగ్య కేంద్రాల్లో వివిధ వ్యాధుల నిర్ధారణకు అవసరమైన రక్త నమూనాలను సేకరించి, తగిన జాగ్రత్తలతో టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్, పెద్దపల్లికి పంపాలని సూచించారు. అలాగే ల్యాబ్ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకుని, అవసరమైన రీయాజెంట్లు అందుబాటులో ఉండేలా ఇండెంట్లు వేయాలని, విధుల్లో సమయపాలన పాటించాలని డాక్టర్ వాణిశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి. శ్రీరాములు, సి.ఎచ్.ఓ. ఉమా మహేశ్వర్, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుని పాత్ర కీలకం

**ఉపాధ్యాయుల కృషితోనే ప్రభుత్వ పాఠశాలలు మరింత ఆదర్శం జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతనగర్/ నవంబర్ 04/ అక్షరం న్యూస్‌బీ

పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర మరియు వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించారు. స్వచ్ఛత కాంపైన్ 5.0 కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ రోజున పాఠశాలలో ఏ ఏ పనులు చేపట్టారు అని ఉపాధ్యాయులను అడిగి , ఈ రోజున చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం చేపడుతున్న ప్రతి విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో, విద్యార్థుల భాగస్వామ్యంతో, తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదు, అది ఒక సమగ్ర ప్రక్రియ. అందులో ప్రధానోపాధ్యాయుడు కీలక నాయకత్వ పాత్ర పోషించాలి. విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం ఇవన్నీ ప్రధానోపాధ్యాయుని దిశానిర్దేశంపై ఆధారపడి ఉంటాయి, అని అన్నారు.

పాఠశాలలోని టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్, కొన్ని టాయిలెట్లు మూసివేసి తాళం వేసి ఉంచినట్లు గమనించి అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం అందుబాటులో ఉన్న వసతులను వినియోగించకపోవడం నిర్లక్ష్యమని పేర్కొని, వెంటనే టాయిలెట్లను తెరిచి మరమ్మతులు పూర్తి చేయాలని పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విద్యార్థులకు నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలీ

త్రాగునీటి సౌకర్యం తగిన విధంగా లేని విషయం గమనించిన కలెక్టర్, పాఠశాలలో కొత్త బోర్ వేయడం కోసం తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని విద్యాశాఖాధికారి మరియు మిషన్ భగీరథ ఈ ఈ కు ఆదేశించారు. విద్యార్థులకు నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇది పీఎం శ్రీ పాఠశాల కావడంతో, ఆటస్థల అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి, విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించే దిశగా అన్ని ఆటలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని, క్రమశిక్షణతో పాటు సమూహ భావన కూడా పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

పాఠశాల ప్రాంగణం బయట నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రంను కూడా ఆయన పరిశీలించారు. భవనం చాలా లోతులో నిర్మించబడినందున వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉందని గమనించి, సరైన ఎత్తు పెంచి మిగతా నిర్మాణ పనులు కొనసాగించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. భవిత కేంద్రాలు పాఠశాలలకు విలువైన వనరుల కేంద్రాలుగా మారాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, కాబట్టి వాటి నిర్మాణం నాణ్యతతో కూడినదిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మరియు విద్యార్థుల ప్రతిభను పెంపొందించే పద్ధతులపై చర్చించారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల స్థాయిలో మార్పు తీసుకురాగలడని, వారి కృషితోనే ప్రభుత్వ పాఠశాలలు మరింత ఆదర్శవంతమైనవిగా మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యాయత్నం



కరీంనగర్/ జమ్మికుంట/ నవంబర్ 04/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జమ్మికుంట పట్టణంలో కలకలం రేకెత్తించింది. జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల హాస్టల్ విద్యార్థులు హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారని అయితే విద్యార్థులు హాస్టల్ నుండి బయటికి వెళ్లి ధూమపానం సేవిస్తున్నారని సమాచారంతో సోమవారం ఉపాధ్యాయులు, రామ్ చరణ్ , చరణ్ లను మందలించి వారి తల్లిదండ్రులు తీసుకురావాలని చెప్పారు.దీంతో భయపడిన విద్యార్థులు సోమవారం రాత్రి 12 గంటలకు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న స్కూల్ యాజమాన్యం హుటాహుటిన పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారని సమాచారం. యాజమాన్యం నిర్లక్ష్యం వలన విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని విద్యార్థి సంఘాలు పాఠశాల ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మండల స్థాయి పోటీల్లో విజేతలు పొత్కపల్లి విద్యార్థులు



ఓదెల/ పెద్దపల్లి. నవంబర్ 04(అక్షరం న్యూస్):

సమగ్ర శిక్ష, టీ సాట్ మరియు జిహెచ్ఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జడ్పిహెచ్ఎస్ ఓదెల లో నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ పొత్కపల్లి విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు.మండల విద్యాధికారి రమేష్ సమక్షంలో నిర్వహించిన ఈ పోటీల్లో క్విజ్ లో శ్రీచరణ్, వైష్ణవి, అలా రోషన్, లాస్య మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

ఉపన్యాస పోటీలో శ్రీనిత్య మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైంది.

వ్యాస రచన పోటీలో జుబియా షుజాద్ రెండవ స్థానం సాధించింది.

విజేతలుగా నిలిచిన విద్యార్దులకు ఎంఈఓ రమేష్, ఓదెల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ చేతుల మీదుగా అభినందన పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత కిషోర్, లక్ష్మి నారాయణ, కుమార్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి,సీఆర్పి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## వోప హుజురాబాద్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 04/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాల యందు వొప నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నికల అధికారి వేములవాడ మధుసూదయ చారి, జిల్లా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి గాలి పెల్లి బ్రహ్మాచారి లింగన్నపేట సత్యం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన నియోజకవర్గం కమిటీ గౌరవ అధ్యక్షులుగా విజయగిరి తులసీదాస్ అధ్యక్షులుగా కట్ట నాగభూషణ చారి, ప్రధాన కార్యదర్శిగా మునిగంటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గా మామిడిడోజు సదానంద చారి,తాటికొండ భద్రాచారి సంయుక్త కార్యదర్శిగా వడ్లూరు సత్యనారాయణ, పి. ఇందు మూర్తి, ఆర్థిక కార్యదర్శిగా రంగు ప్రశాంత్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాటికొండ శ్రీనివాస్ సలహాదారుగా చిట్టి మల్ల మల్లికార్జున్, కట్ట రాజాయ్య చారి, ప్రత్యేక ఆహ్వానితులుగా రాపల్లి రాజయ్య, రామోజీ సందీప్ కార్యవర్గ సభ్యులుగా, మునిగంటి సుధాకర్, మామిడోజు సత్యనారాయణ, ముతోజు బిక్షపతి, కలికోట జయప్రకాష్, విజయగిరి ఈశ్వరయ్య, పి సతీష్, ముడుపు రాజేష్, ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 4/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని 2వ వార్డులో ఇటీవల అర్ధాంతరంగా నిలిచిపోయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మంగళవారం ప్రారంభమవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంచిర్యాల విద్యాసాగర్ నూతన రోడ్డునిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ సీసీరోడ్డునిర్మాణ పనులునాణ్య తతో చేపట్టాలనికాంట్రాక్టర్లకు సూచించారు

## రైతుల ప్రయోజనాల దృశ్యా జిన్నింగ్ మిల్లుల బంద్‌లో ఎవరూ పాల్గొనరాదు

**రైతుల ప్రయోజనాల దృశ్యా జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ నవంబర్ 04/ అక్షరం న్యూస్‌బీ జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ హాల్లో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, మరియు సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎల్ 1, ఎల్2, ఎల్3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, పత్తి కొనుగోలు మరియు ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

పత్తి నాణ్యతను కాపాడే విధంగా అధికారులు సూచనలు ఇవ్వాలని రైతులు పత్తి తేమ శాతం 12శాతం మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులలో పత్తి ఆరబెట్టడానికి తగిన సౌకర్యాలు కల్పించి, పత్తి తడివేయకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు. రైతులు సమయానికి పత్తిని మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మిల్లులు నిరాటంకంగా కొనుగోలు చేయడం ద్వారా జిల్లా వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ సజావుగా కొనసాగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, సిసిఐ బయ్యర్లు, జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులు, మరియు జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్వేరో రాష్ట్ర అధికార ప్రతినిధి అకినపల్లి శిరీష



కరీంనగర్/హుజూరాబాద్/నవంబర్ 4/అక్షరం న్యూస్:

వంగర గురుకులంలో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన వనం శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించి మన బహుజన సంస్కృతిని పరిచయం చేస్తూ స్వేరోపలకరింపు కార్యక్రమం నిర్వహించారు.స్వేరోస్ నెట్వర్క్ ఫౌండర్ చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తోవారి కుటుంబానికి ఫోన్లో మాట్లాడించి ఓదార్పు అందించారు.తన కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు స్వేరోస్ అండగా ఉంటారని మరి ఏ కుటుంబంలో ఇలాంటి బాధ ఉండకుండా పోరాటం చేస్తామని వర్షిత కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్స్ స్వేరో మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకినపల్లి శిరీష , రాష్ట్ర కో కన్వీనర్ గడప రాజు, డివిజన్ ఉపాధ్యక్షులు ఎర్ర ప్రదీప్ , సీనియర్ స్వేరో వెంకన్న , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయండి

**జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, కార్యదర్శి కరుణకుమారి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 04/ అక్షరం న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయాభివృద్ధితో పాటు జిల్లాలో ఉన్న పలు గ్రంథాలయా అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ గ్రంథాలయ చైర్మన్ వీరబాబు మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో అనేక మౌళిక సదుపాయాల అవసరం ఉందని, అదే విధంగా జిల్లాలో ఉన్న పలు గ్రంథాలయాల అభివృద్ధికి స్థల సేకరణ అవసరం ఉందని అన్నారు. గ్రంథాలయాలను అభివృద్ధి పర్చడం ద్వారా అనేక మంది పోటీ పరీక్షలకు సిద్ధ వడే వారికి, పాఠకులకు ఉపయోగ కరంగా ఉంటుందని ఆ వినతి పత్రంలో కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, గ్రంథాలయాల మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ను కలిసి వారిలో అఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చేవరకు రైతులు ఎవరు కూడా మార్కెట్ కు పత్తిని తీసుకోవద్దు.

**వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి మల్లేష్**



కరీంనగర్ /జమ్మికుంట /నవంబర్ 04/ అక్షరం న్యూస్,:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ శాఖ అధికారులు సిసిఐ అధికారులు జెన్నింగ్ మిల్ అసోసియేషన్ వారితో కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేదీ 04 /11/ 2025 రోజునుండి రాష్ట్రంలోని అన్ని జిన్నింగ్ మిల్లుల నుండి సిసిఐ కొనుగోలు తో పాటు ప్రైవేట్ కొనుగోలు నిలుపుదల చేస్తామని జిల్లింగ్ మిల్లుల అసోసియేషన్ వారు రాష్ట్ర ప్రభుత్వమునకు లేక ఇచ్చినందుకుగాను రైతందానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా తగు చర్యలు చేపట్టడం కొరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిన్నింగ్ మిల్లులకు సంబంధించి సిసిఐ వారి నిబంధనలకు సంబంధించిన అంశాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చేవరకు రైతులు ఎవరు కూడా వారిపత్తిని జమ్మికుంట మార్కెట్ యార్డ్ కు తీసుకురావద్దని 'కాసాన్ కిసాన్' మొబైల్ యాప్ నందు స్లాట్ బుక్ చేసుకోవద్దని , ఇప్పటికే స్టార్ట్ బుక్ చేసుకున్నటువంటి రైతులు కూడా పత్తిని విక్రయించేందుకు మార్కెట్ కు తీసుకురావద్దని రైతుల అభివృద్ధి చేశారు. బుధవారం రోజు కార్తీక పౌర్ణమి, గురు నానక్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కు సెలవు, గురువారం రోజున రాష్ట్ర జిమెయిల్ అసోసియేషన్ వారి సమ్మె ఉన్నందున మతాధికార ఆవేశాల మేరకు ప్రైవేట్ కొనుగోలు సీసీఐ కొనుగోలు నిలుపుదల చేస్తున్నట్లు అదేవిధంగా రైతు సోదరులు గమనించి సీసీఐ కొనగల తో పాటు ప్రైవేట్ కొనుగోలు మెప్పుదల చేస్తున్నందున రైతుల ఎవరు కూడా పార్టీ విక్రయించేందుకు మార్కెట్ కు తీసుకురావద్దని రైతులు సహకరించగలరని మార్కెట్ కార్యదర్శి మల్లేష్ తెలిపారు.

## ఓదెల రైల్వే స్టేషన్‌ను సందర్శించిన డివిజన్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణ



ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 04(అక్షరం న్యూస్)

ఓదెల రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు అనేక పత్రికల కథనాలకు వివిధ పార్టీ నాయకుల వినతి పత్ర సమర్పించినందుకు ఓదెల రైల్వే స్టేషన్ ను పరిశీలించడానికి మంగళవారం వచ్చిన రైల్వే డివిజనల్ మేనేజర్ గోపాలకృష్ణ ఈ సందర్భంగా రైల్వే ప్లాట్ఫారం ఫ్లైఓవర్ మరియు స్టేషన్లో మౌలిక వసతులపై క్షుణ్ణంగా పరిశీలన చేశారు పరిశీలన చేయడానికి వచ్చిన డివిజనల్ మేనేజర్ కు ఓదెల గ్రామ యువకులు బిజెపి నాయకులు ఘనంగా శాలువాతో సన్మానం చేసి మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని బహుకరించారు స్టేషన్ అభివృద్ధికి మరియు ప్రయాణికుల సౌకర్యార్థం కోసం అనేక సౌకర్యాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఒక వినతి పత్రం సమర్పించారు అనంతరం పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఓదెల రైల్వే స్టేషన్ పై ఒక సినిమా చిత్రీకరణ చేసి ప్రపంచానికి చూపించిన గొప్ప రైల్వే స్టేషన్ ను అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమేనని వెంటనే ఈ ఓదెల రైల్వే స్టేషన్ రైల్వే బోర్డు తమ ఆదోనిలోకి తీసుకొని రైల్వే స్టేషన్ ని అభివృద్ధి చేయాలని దాదాపు రైల్వే స్టేషన్ ఆదాయం సంవత్సరానికి 50 లక్షలు పైచిలుకు ఆదాయం ఉంటుందని దాదాపు ఓదెల గ్రామంలో 12 వేల పైచిలుకు జనాభా ఉన్నారని అంతేకాకుండా చుట్టుపక్కల పది పదిహేను గ్రామాల ప్రజలు ఈ రైల్వే స్టేషన్ ద్వారానే ప్రయాణాలు సాగిస్తారని అదేవిధంగా ప్రయాణికులకు సరియైనటువంటి సౌకర్యాలు సామూహిక మరుగుదొడ్లు డ్రింకింగ్ వాటర్ ప్లాట్ఫారంపై లైట్స్ ప్లాట్ఫారంపై షెడ్లు నిర్మాణం చేసి రైల్వే స్టేషన్ విశాలంగా నిర్మాణం చేయాలని ఈ రైల్వే ద్వారా చతిస్గడ్ కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుంటారని అదే విధంగా ఈ రైల్వే స్టేషన్ విశాలమైన స్టేషన్గా అభివృద్ధి గనుక చేస్తే ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య కూడా విపరీతంగా పెరుగుతుందని దాని ద్వారా రైల్వేకి మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉన్నందున తప్పకుండా దీనిపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు అదేవిధంగా ఈ రైల్వేస్టేషన్లో కరీంనగర్ తిరుపతి ఎక్స్ప్రెస్ మరియు దానాపూర్ ఎక్స్ప్రెస్ నాందేడ్ ఎక్స్ప్రెస్ లను నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు. పై విషయాలపై స్పందిస్తూ తప్పకుండా స్టేషన్ అభివృద్ధి కోసం నా వంతు ప్రయత్నం చేస్తానని తెలియజేశారని అన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల గ్రామ ప్రజలు మెరుగు సారంగం తీర్థాల కుమార్ దాత రాకేష్ పటేల్ రామినేని రాజేంద్రప్రసాద్ రాచర్ల అశోక్ తాటికొండ కృష్ణమాచారి తాటికొండ వెంకటేశ్వర్లు ముంజాల మధు బేకరీ. అల్లంకి శేషుమూర్తి. శాతాల కుమార్ క్యాతం సాయి కారంగుల శ్రీనివాస్ కుక్కల కృష్ణ డాక్టర్ వెంకటేశ్వర్లు మరియు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలీ




- **డ్రోన్ టెక్నాలజీ ద్వారా డిజిటల్ మ్యాపింగ్ నిర్వహించాలి.**
- **ఇరవై సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాదేశిక వివరాలను సేకరించాలీ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో సమీక్షా:**
- **కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 04/అక్షరం న్యూస్‌బీ అమృత్ 2.0 పథకం కింద జీఎస్ఐ ఆధారిత కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మాస్టర్ ప్లాన్ రూపకల్పనను సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఇందుకోసం అవసరమైన ఖచ్చితమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు సమయానికి అందించాలని ఆయన ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ హాల్లో డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్విని ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై మొదటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాస్టర్ ప్లాన్ రూపొందించడం భవిష్యత్ పట్టణాభివృద్ధికి మార్గదర్శకం. అందువల్ల ప్రతి శాఖ ఖచ్చితమైన, తాజా సమాచారాన్ని అందించాలి అని అన్నారు. రెవెన్యూ శాఖ నుంచి లభించే సర్వే నంబర్లు, వాటి పరిధులు, భూమి వినియోగ వివరాలు కీలకమని, అవి మాస్టర్ ప్లాన్‌కు ఆధారంగా ఉంటాయని తెలిపారు.

బైపాస్ రహదారుల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను సూచించాలీ

త్రాగునీటి సరఫరా అంశంపై ప్రజారోగ్య మరియు మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో సమగ్ర సమాచారం అందించాలని సూచించారు. రోడ్లు, భవనాలు శాఖ అధికారులు ప్రస్తుత రహదారులతో పాటు బైపాస్ రహదారుల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను సూచించాలని ఆదేశించారు. అటవీ, విద్యుత్, రవాణా, రైల్వే, పరిశ్రమలు తదితర శాఖలు తమ పరిధిలోని అన్ని వివరాలను సమగ్రంగా సమర్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల స్థానాలను కూడా మాస్టర్ ప్లాన్‌లో ప్రతిబింబించాలన్నారు. పట్టణ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకోవడమే కాకుండా, వచ్చే ఇరవై సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాదేశిక వివరాలను సేకరించాలని సూచించారు.

డ్రోన్ టెక్నాలజీ ద్వారా డిజిటల్ మ్యాపింగ్ నిర్వహించి భూ వినియోగ మ్యాపులు రూపొందించవచ్చని, తాజా డేటాను ఆధారంగా చేసుకుని ప్లాన్లను నవీకరించవచ్చని కలెక్టర్ తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్ పట్టణాభివృద్ధికి అవసరమైన భూమి వినియోగం, భవన నిర్మాణం, రవాణా మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. జనాభా పెరుగుదల మరియు పట్టణ విస్తరణను దృష్టిలో ఉంచుకుని ప్రజల అవసరాలకు అనుగుణంగా గృహాలు, త్రాగునీరు, రహదారులు మరియు ఇతర సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రక్రియను ఆర్‌డిఓలు మరియు తహసీల్దార్లు పర్యవేక్షించాలన్నారు.సమగ్ర సమాచారం ఆధారంగా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ రూపొందించబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఆర్‌డిఓ మధు, సిపిఓ సంజీవరావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలలు పర్యావరణ సమతుల్యతకు కీలకమైన జీవ వ్యవస్థలు

**చిత్తడి నేలల గుర్తింపు, పరిరక్షణకు శాఖల సమన్వయం అవసరం జిల్లా కలెక్టర్: జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ నవంబర్ 04/అక్షరం న్యూస్‌బీ పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధి దృష్ట్యా చిత్తడి నేలల సంరక్షణ అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సమావేశం జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల గుర్తింపు, భౌగోళిక సరిహద్దుల నిర్ణయం, వాటి పరిరక్షణ, అభివృద్ధి, మరియు సుప్రీం కోర్టు ఆదేశాల అమలుకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడం అత్యవసరం. ఇందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోపు గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలి అని తెలిపారు..జిల్లాలో ప్రాధమికంగా 50 చెరువులను ఎంపిక చేసి, వాటిపై సమగ్ర సర్వే నిర్వహించాలి. వాటి భౌగోళిక సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించి, క్షేత్ర ధృవీకరణ చెయ్యాలని ఆదేశించారు . గుర్తించిన చిత్తడి నేలల పరిధిలో ఎటువంటి నిర్మాణాలు, మానవ జోక్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చిత్తడి నేలల స్వరూపాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతచిత్తడి నేలలు పర్యావరణ సమతుల్యతకు కీలకమైన జీవ వ్యవస్థలు. ఇవి వర్షపు నీటిని నిల్వ ఉంచి భూగర్భ జలాలను పునరుత్పత్తి చేయడంలో, వన్యప్రాణుల నివాస స్థలాలుగా, మరియు పర్యాటక అభివృద్ధికి అనుకూల వాతావరణంగా పనిచేస్తాయి. అందువల్ల చిత్తడి నేలల స్వరూపాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. వెట్ ల్యాండ్ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో పర్యాటక శాఖతో కలిసి చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులను రూపొందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా పంచాయతీ అధికారి అనూష మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిగ్ బాష్ లీగ్ నుంచి తప్పుకున్న అశ్విన్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత.. ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్?లో ఆడటానికి సిద్ధమైన భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. బీబీఎల్ తదుపరి సీజన్‌లో సిడ్నీ థండర్ తరఫున ఆడడం దాదాపు ఖాయమైనప్పటికీ, గాయం కారణంగా ఆయన ఈ లీగ్ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. అశ్విన్ గనుక ఆడి ఉంటే, బీబీఎల్లో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా చరిత్ర సృష్టించి ఉండేవారు. అశ్విన్‌కు అయిన గాయం ఏమిటి? ఎప్పుడు తిరిగి వచ్చే అవకాశం ఉంది? వంటి వివరాలు ఈ వార్తలో చూద్దాం. భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ క్రికెట్ మైదానంలోకి తిరిగి రావడానికి మరింత వేచి చూడాల్సి వస్తుంది. మోకాలి గాయం కారణంగా ఆయన ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ నుంచి తప్పుకున్నారు. అశ్విన్ బీబీఎల్ లో సిడ్నీ థండర్ జట్టు తరఫున పూర్తి సీజన్ ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒకవేళ అశ్విన్ ఆడి ఉంటే బీబీఎల్ చరిత్రలో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా నిలిచి ఉండేవారు. కానీ గాయం కారణంగా ఈ చారిత్రక అవకాశం ప్రస్తుతానికి మిస్ అయింది. అశ్విన్ త్వరగా కోలుకుంటే, సీజన్ మధ్యలో సిడ్నీ థండర్ జట్టు అతన్ని తిరిగి ఆడటానికి ఆహ్వానించే అవకాశం ఉంది. అశ్విన్ స్వయంగా సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేసి, తన గాయం, బీబీఎల్ నుంచి వైదొలగడం వెనుక కారణాలను తెలియజేశారు. "బీబీఎల్ తదుపరి సీజన్‌కు చెన్నైలో సిద్ధమవుతున్న సమయంలో నాకు మోకాలిలో గాయం అయింది. పరీక్షల తర్వాత, నేను బీబీఎల్ 15లో ఆడలేనని తెలిసింది" అని అశ్విన్ తన ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియన్ అభిమానుల ముందు ఆడటానికి తాను ఎంతగానో ఉత్సాహంగా ఉన్నానని, కానీ ఈ నిర్ణయం తీసుకోవడం తనకు బాధ కలిగించిందని ఆయన వ్యక్తం చేశారు. సిడ్నీ థండర్ ఆటగాళ్లు, సిబ్బంది తనకు పూర్తి మద్దతు ఇచ్చారని అశ్విన్ తెలిపారు. మైదానంలో లేకపోయినా, తాను థండర్ మహిళా, పురుషుల జట్లను ఉత్సాహపరుస్తూ ఉంటానని చెప్పారు. రవిచంద్రన్ అశ్విన్ అదే సంవత్సరంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత బీబీఎల్ లో ఆడాలని నిర్ణయించుకున్నారు. అశ్విన్ ఈ సంవత్సరం ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. ఆ తరువాత అంతర్జాతీయ లీగ్‌లలో ఆడటానికి మొగ్గు చూపాడు. బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ డిసెంబర్ 14 నుంచి జనవరి 25 వరకు జరగనుంది. సిడ్నీ థండర్ జట్టు తమ మొదటి మ్యాచ్‌ను డిసెంబర్ 16న హోబర్ట్ హరికేన్స్‌తో ఆడాల్సి ఉంది. ఈ మధ్యలో అశ్విన్‌కు ఐఎల్టీ20 లీగ్‌లో ఏ జట్టు కూడా కొనుగోలు చేయకపోవడం గమనార్హం.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609